క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కౌన్సిలర్ నాగరాజు

వట్‌పల్లి(అందోల్): అందోల్–జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో సోమవారం సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు, కమిషనర్ తిరుపతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేవిధంగా అవసరమైన చోట అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్ దుర్గేష్, బీఆర్‌ఎస్ నాయకులు నాగరత్నంగౌడ్, రవీంద్రగౌడ్, నాగరాజ్, దుర్గేష్, శ్రీనివాస్, దశరథ్, ప్రభు, మల్లేశం, రాకేష్, రమేష్, మల్లయ్య సత్తయ్య, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధికి కృషి



విద్యార్థులకు అల్పాహారాన్ని వడ్డిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి

జిన్నారం(పటాన్‌చెరు): విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి అన్నారు. మున్సిపల్ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో నికోమెక్ పరిశ్రమ సహకారంతో అక్షపాత్ర ఆర్గనైజేషన్ ద్వారా విద్యార్థులకు అందించనున్న అల్పాహార కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోందన్నారు. ఉదయం సమయంలో అల్పాహారాన్ని అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవటం హర్షనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేవిధంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందని వివరించారు. ఉపాధ్యాయులు, ఆయా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం



బీటీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ యాదమ్మ, సాయినాథ్

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ కుమారుడు సాయినాథ్ అన్నారు. సదాశివపేట మండల పరిధిలోని వికారాబాద్ పీడబ్ల్యూ రోడ్డు నుంచి కంబాలపల్లి గ్రామం వరకు నిర్మించిన బీటీ రోడ్డును సోమవారం ఎంపీపీ తొంట యాదమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీహరి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంజన్న, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

దడువాయిలను ఉద్యోగులుగా గుర్తించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సదాశివపేట(సంగారెడ్డి): వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో పనిచేస్తున్న దడువాయిలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని మార్కెట్‌యార్డు దడువాయిల సంఘం అధ్యక్షుడు కోనాపూరం ప్రభు అన్నారు. దడువాలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దడువాయిల సంఘం కార్యవర్గ సభ్యులు రాచన్న, దశరథ్, శ్రీనివాస్ టీఆర్‌ఎస్ నాయకుడు కుమార్, మార్కెట్ కార్యదర్శి సత్యనారాయణ, సూపర్‌వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

సంగారెడ్డి టౌన్: మధ్యాహ్నం భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం నిరాహారదీక్ష చేపట్టారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి ప్రసాద్ మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.



నారాయణఖేడ్: మానవహారం నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు



హత్నూరలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

మానవహారం.. నిరసన గళం

జిల్లావ్యాప్తంగా అంగన్‌వాడీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారంతో 15వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు వినూత్నంగా మానవహారం నిర్వహించారు. తమ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం స్పందించేవరకు సమ్మె చేపడతామని నినదించారు.



సదాశివపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట..



ఝరాసంగం తహసీల్దార్ కార్యాలయం ఎదుట..



నారాయణఖేడ్: ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



మొక్కకు నీరు పోస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని జుజాల్‌పూర్ నుంచి నాగల్‌గిద్ద మండలంలోని కర్ణాటక సరిహద్దు వరకు అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా రోడ్డుకు ఇరుపక్కలా మొక్కలను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం నాగల్‌గిద్ద మండలంలోని జైసింగ్‌తండా, విఠల్ తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అదేవిధంగా లింగాపూర్‌కు చెందిన ఈడ్గి నర్సాగౌడ్‌కు చెందిన గేదె ఇటీవల విద్యుదాఘాతంతో మృతిచెందగా పరిహారంగా మంజూరైన రూ.40వేల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో నాగల్‌గిద్ద వైస్ ఎంపీపీ ఉపాధ్యక్షుడు పండరి యాదవ్, బీఆర్‌ఎస్ ఎస్టీసెల్ అధ్యక్షులు లక్ష్మణ్, సర్పంచ్ శకుంతల పాల్గొన్నారు.

దర్గా సందర్శన

మనూరు(నారాయణఖేడ్): మనూరు మండలం రాయిపల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన హజ్రత్‌రోషన్ అలీబాబా దర్గాను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి అక్రమ్‌అలీ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోఆప్షన్ సభ్యుడు సలీం, ఉసిరికపల్లి సర్పంచ్ రాజేందర్‌పాటిల్, నాయకులు ఫసియొద్దీన్, మదిన్, ముజాద్‌పాటిల్, మాణిక్యం, సంజీవ్, గొల్లరాజు, గొల్ల విఠల్, అన్నుసాబ్, కాజామియా, ఇమ్రాన్, ఇస్మాయిల్, కృష్ణాగౌడ్, విశ్వనాథ్, వడ్లనవీన్ పాల్గొన్నారు.

అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మనూరు మండల పరిధిలోని కమలాపూర్‌లోని హనుమాన్ ఆలయం వద్ద ప్రతిష్ఠించిన గణనాథుడిని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. కార్యక్రమంలోఎంపీపీ కొంగరి జయశ్రీమోహన్‌రెడ్డి, నాగల్‌గిద్ద వైస్ ఎంపీపీ పండరి యాదవ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విఠల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అనర్హులకు దళిత, బీసీ బంధు పథకాలు


- అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారని సభ్యుల ఆరోపణ
- వాడీవేడిగా సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ గిరిధర్‌రెడ్డి

జహీరాబాద్ టౌన్: అర్హులైనవారికి కాకుండా అనర్హులకు దళిత, బీసీబంధు పథకాలు అందుతున్నాయని సభ్యులు ఆరోపించారు. ఎంపీపీ గిరిధర్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరాగ్‌పల్లి సర్పంచ్ నర్సింహరెడ్డి, కొత్తూర్(బి)సర్పంచ్ జగన్‌మోహన్, శేఖాపూర్ ఎంపీటీసీ నర్సింహులు తదితరులు మాట్లాడుతూ దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి పథకాల లబ్ధిదారుల్లో అధికార పార్టీకి చెందిన వారే ఉంటున్నారన్నారని వాపోయారు. ప్రజాప్రతినిధులకు తెలియకుండానే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. కొత్తూర్(బి) గ్రామంలో ఒకే కుటుంబంలో ఇద్దరికి బీసీబంధు పథకం ద్వారా డబ్బులు వచ్చాయని సర్పంచ్ మండిపడ్డారు. ఎంపీపీ గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ దళితబంధు పథకంలో అధికార పార్టీ వారు 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారని ఆరోపించారు. బీసీ బంధులో కూడా ఇదే పరిస్థితి ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్న చోట పథకాల అమలులో సవితి తల్లి ప్రేమ చూపుతున్నారని వాపోయారు. చిరాగ్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం కూలడంతో ప్రాథమిక పాఠశాలలో సిఫ్ట్ పద్ధతిలో తరగతులు కొనసాగుతున్నాయన్నారు. గ్రామంలో కాంగ్రెస్‌కు చెందిన సర్పంచ్ ఉన్నందునా పాఠశాల భవనానికి నిధులు మంజూరూ చేయలేదని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ వాపోయారు. చిరాగ్‌పల్లి, శేఖాపూర్ తదితర గ్రామాలకు చెందిన చాలా మంది రైతులకు నేటికీ పట్టా పాసుపుస్తకాలు రాలేవన్నారు. సమావేశంలో ఎంపీడీఓ సుమతి, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా దీన్‌దయాళ్ జయంతి



సంగారెడ్డి మున్సిపాలిటీ: దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

పటాన్‌చెరు టౌన్: గ్రామీణ అభివృద్ధి స్వావలంబన దేశ ఆర్థిక వ్యవస్థకు మూలమని చాటిచెప్పిన మహానీయుడు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. సోమవారం పటాన్‌చెరు మండలంలోని ఇస్నాపూర్‌లో దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని నిర్వహించారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మధుకర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా పటాన్‌చెరు మండల అధ్యక్షుడు నరేందర్‌గౌడ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు జోగు ధన్‌రాజ్, ఎస్‌ఆర్‌కే యువసేన సభ్యులు షాఫీ, దుర్గాసాయి, కృష్ణ, చందు, అజయ్, సాయి పాల్గొన్నారు.

సంగారెడ్డి మున్సిపాలిటీలో..

సంగారెడ్డి మున్సిపాలిటీ: బీజేపీ సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, రాష్ట్ర నాయకులు హనుమంత్‌రెడ్డి, జగన్, జిల్లా కార్యదర్శులు సార కృష్ణ, బిల్లా రవి, అసెంబ్లీ కో కన్వీనర్ సత్యనారాయణ, జిల్లా నాయకులు రవీందర్‌రెడ్డి, కృష్ణగౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): యువతి అదృశ్యమైన సంఘటన తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్‌లో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొల్లూర్‌కు చెందిన శిరీష(20) సోమవారం ఉదయం 11 గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆమె ఆచూకీ కోసం బంధు, మిత్రుల ఇళ్లల్లో ఆరా తీయగా ఫలితం లేకపోవడంతో సోమవారం సాయంత్రం శిరీష కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

టీవీ బహూకరణ

నారాయణఖేడ్: మండల పరిధిలోని హంక్రాన (జి) గ్రామ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన పుప్పాల అమృత్ సౌజన్యంతో నారాయణఖేడ్ మిత్ర ఫౌండేషన్ బాధ్యులు సోమవారం టీవీని బహూకరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలనే ఉద్దేశ్యంతో టీవీని బహూకరించినట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రశాంత్ తెలిపారు. అనంతరం టీవీ దాత అమృత్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆశీర్వాదం, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి చర్యలు

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపీపీ రవీందర్‌గౌడ్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డె కృష్ణ అన్నారు. జిన్నారం మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు నాయకులు, యువకులు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా రవీందర్‌గౌడ్, కృష్ణ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు పల్నాటి భాస్కర్, శివశంకర్, రవీందర్‌గౌడ్, నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

రామచంద్రాపురం(పటాన్‌చెరు): డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ పుష్పనగేష్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా పనులను త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

రావుస్ స్కూల్‌లో గురుపూజోత్సవం

సంగారెడ్డి మున్సిపాలిటీ: రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సోమవారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ హాజరై ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ చైర్మన్, ఎంపీటీసీ భాస్కర్, విఠల్, ప్రభుగౌడ్, సాబేర్, జలెందర్, రావుస్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు సన్మానం

జహీరాబాద్ టౌన్: ఇటీవల పల్లె ప్రగతి, స్వచ్ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డు గెలుచుకున్న మండలంలోని కొత్తూర్(బి) సర్పంచ్ జగన్‌మోహన్‌ను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గిరిధర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. మొగుడంపల్లి ఎంపీపీ సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి పదవి విరమణ చేసిన వహీయొద్దీన్‌ను సన్మానించారు.

అసైన్డ్ భూములకు రుణాలేవీ?

- ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- కాంగ్రెస్ నేత సంజీవరెడ్డి
- పథకాలకు అనర్హులను ఎంపిక చేశారని విమర్శ



మాట్లాడుతున్న సంజీవరెడ్డి

నారాయణఖేడ్: గతంలో విధంగా అసైన్డ్ భూములకు పంట రుణాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. ఖేడ్‌లో సోమవారం పలువురు అసైన్డ్ భూముల రైతులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ధరణి పోర్టల్ రాకముందు బ్యాంకులు అసైన్డ్ భూములకు పంటరుణాలు ఇచ్చేవని గుర్తుచేశారు. వడ్డీతో సహా రూ.లక్షలోపు తీసుకున్న లోన్‌లు మంజూరు చేస్తామని సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించినా వడ్డీ మాట అటుంచితే చాలామందికి అసలే మాఫీకాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత, బీసీ, మైనార్టీ బంధుతోపాటు గృహలక్ష్మి కింద అనర్హులైన బీఆర్‌ఎస్ కార్యకర్తలను ఎంపిక చేశారని విమర్శించారు. కలెక్టర్ చొరవ తీసుకుని అర్హులను ఎంపిక చేయాలని కోరారు. ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో లబ్ధి కోసమే ఆయా పథకాలను ప్రవేశపెట్టారని మండిపడ్డారు. మరో పక్షం రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. ఈ పథకాల ద్వారా లబ్ధిదారులకు మేలు చేకూరే పరిస్థితి ఉండదని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని భరోసానిచ్చారు. బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు భోజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అసమర్థతోనే గ్రూపు1 రద్దు

- టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను తొలగించాలి
- ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు మహేష్

వట్‌పల్లి(అందోల్): ప్రభుత్వ అసమర్థతోనే గ్రూపు1 రద్దు అయ్యిందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్ ధ్వజమెత్తారు. గ్రూప్–1 రద్దును నిరసిస్తూ సోమవారం జోగిపేటలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు సంతోష్, అక్షయ్, శ్రీకాంత్, రాజు, అనిల్ మహేష్, ఉదయ్, కిరణ్, ప్రవీణ్, భరత్, వంశీ, జోగినాథ్, శివాజీ పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

సంగారెడ్డి అర్బన్: గ్రూప్–1 పరీక్షల రద్దు ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని ఏబీవీపీ సంగారెడ్డి జిల్లా శాఖ మండిపడింది. గ్రూప్–1 పరీక్ష రద్దును నిరసిస్తూ సంగారెడ్డి పట్టణంలోని ఐబీ ఎదుట ఏబీవీపీ నాయకులు సోమవారం ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కన్వీనర్ ఆకాష్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రం పేపర్ లీకేజీ, పరీక్షల రద్దులలో మొదటి స్థానంలో ఉందని ఎద్దేవా చేశారు. గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్ష రెండోసారి రద్దు కావడం ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరికి అద్దం పడుతోందని విమర్శించారు.



జోగిపేటలో ధర్నా చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు



సంగారెడ్డి అర్బన్: ఐబీ ఎదుట..

నేడు కార్మిక హక్కుల పరిరక్షణ ర్యాలీ

సంగారెడ్డి అర్బన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మోహన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్మికులు అధికసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

27న నిధి ఆప్‌కే నిఖత్

పటాన్‌చెరు టౌన్: భవిష్యనిధి సంస్థ ద్వారా ప్రతి నెల సమస్యల పరిష్కారానికి ఫిర్యాదుల్లో భాగంగా నిధి ఆప్ కే నిఖత్ 2.0 ఈ నెల 27న నిర్వహించనున్నట్లు ప్రాంతీయ కమిషనర్ విశాల్ అగర్వాల్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లాకు సంబంధించి జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి, మెదక్ జిల్లాకు పటాన్‌చెరు మండలం రుద్రారం ఎంఎస్‌ఎన్ లాబరేటరీలో శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

సంగారెడ్డి టౌన్: విద్యార్థులు ఉన్నత స్థానాలను పొందాలని జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ కార్యదర్శి హనుమంతరావు అన్నారు. సంగారెడ్డిలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అదేవిధంగా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది ఉన్నారు.

ఆశావర్కర్ల సమ్మె ప్రారంభం

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లావ్యాప్తంగా ఆశావర్కర్లు సోమవారం సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.18వేల వేతనంతో పాటు పీఎఫ్, ఈఎస్‌ఐ తదితర సౌకర్యాలను కల్పించాలని కోరారు.



హత్నూరలో ఆందోళన చేపట్టిన ఆశ వర్కర్లు



పటాన్‌చెరు టౌన్: మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు రాజయ్య

బొజ్జ గణపయ్యకు పూజలు



మండప నిర్వాహకులతో సునీతాలక్ష్మారెడ్డి

హత్నూర(సంగారెడ్డి): మండలంలోని పన్యాల గ్రామంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి సోమవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు నిర్వాహకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్సింహులు, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు శివశంకరరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గణనాథుడిని దర్శించుకున్న నీలం మధు

ఖైరతాబాద్ గణనాథుడిని దర్శించుకున్న నీలం మధు

పటాన్‌చెరు టౌన్: ఖైరతాబాద్ గణనాథుడిని నీలం మధు ముదిరాజ్ సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్‌ను ఘనంగా సన్మానించారు. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.